
Editor : S.NAGESWARAO (Jeevan)

RNI-APTEL/2013/48347

# రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి

ఆధ్యాత్మిక న్యూస్ పేపర్

A.K.C.Colony, Church Road,
Malkapuram Police Station Backside,
Visakhapatnam, Andhra Pradesh, INDIA.
E-mail : rcf2011mnm@gmail.com. | ✆ : +91-9396235152.

Published from : VISAKHAPATNAM | సంపుటి : 11 | సంచిక : 3 | ఎడిటర్ : ఎస్.నాగేశ్వరరావు (జీవన్) | 2022 మార్చి | పేజీలు : 4 | వెల : అమూల్యం.




శుభాకాంక్షలు

మీ కుటుంబికులకు, సేవకులకు, స్నేహితులకు రానున్న

గుడ్ ఫ్రైడే మరియు ఈస్టర్ శుభాకాంక్షలు

తెలుపుటకు ఫోటో వివరములతో ఇప్పుడే సంప్రదించగలరు.

✆ 9396235152





## ఉజ్జీవముగా సేవకుల ఉజ్జీవ సదస్సు

**విశాఖ, న్యూస్ లింక్ :- 2022 మార్చి 12వ తేదిన** మునుపెన్నడు లేనంత ఉజ్జీవముగా సేవకుల ఉజ్జీవ సదస్సు ఘనముగా జరిగింది.

ఈ సేవకుల సదస్సుకు చింతపల్లి, మాడుగుల, తుని, విజయనగరం, అనకాపల్లి మరియు విశాఖపట్టణ ప్రాంత సేవకులు పాల్గొన్నారు. సేవకులను ఉజ్జీవింపజేయుటకై దైవజనులు శ్రీకాంత్ గారు సాక్ష్యమందించారు. పాస్టర్ సందీప్ గారు, పాస్టర్ సామ్యూల్ పాల్ గారు పరిశుద్ధాత్మ ఉజ్జీవముతో కూడిన సందేశములను అందించి, వచ్చిన సేవకులందరిని ఉజ్జీవింపజేసారు.

వచ్చిన సేవకుల వ్యక్తిగత మరియు సంఘ అవసరతల గురించి తెలుసుకొని వాటి కొరకు ప్రార్థించి తగిన సమయములో సహాయం మందిస్తామని తెల్పుడమైనది.

ఈ సేవకుల సదస్సును దైవజనులు సామ్యూల్ పాల్ గారు, సందీప్ గారు, ఇస్సాకు గారు, జీవన్ గారు బాధ్యత వహించి జరిగించడమైనది. భవిష్యత్తులో ఇలాంటి అనేకమైన సదస్సులు నిర్వహించి సేవకుల వ్యక్తిగత అవసరాలతో పాటు, సంఘ అవసరతలను తీర్చునట్లు మీ అనుదిన ప్రార్థనలో జ్ఞాపకం చేసుకొనగలరని మనవి. వచ్చిన సేవకులంతా విన్న వాక్యమును బట్టి ప్రభువుని స్తుతించి, దేవుని మహిమపరుస్తూ తిరిగి ప్రయాణమయ్యారు.


సేవకులను పురిగొల్పుతున్న పాస్టర్ జీవన్ గారు

ప్రార్థించండి! చింతపల్లి, పాడేరు వంటి ఏజెన్సీ ప్రాంతాల్లో దేవుని మందిరాలను నిర్మించుటకై మేము చేయుచున్న ప్రయత్నములలో ప్రభువు సహాయం కొరకు దయతో ప్రార్థించండి, వీలైతే ఆ ప్రాంతపు సేవకులకు సహాయమందించుటకు మాతో చేతులు కలుపుటకు మీకు స్వాగతం.
**ఫోన్ : 9100130274, 8897254461.**


గీతానాలపిస్తున్న అంధుడైన సేవకులు దావీదు గారు


సాక్ష్యమందిస్తున్న దైవసేవకులు శ్రీకాంత్ గారు


ఫీడ్‌బ్యాక్ అందిస్తున్న సేవకుడు


ప్రేమ విందు స్వీకరిస్తున్న సేవకులు


సేవకుల వడ్డిస్తున్న జెర్మిసన్



## చిన్న పౌలా!

బిషప్. డా॥ ఎర్నెస్ట్ పాల్ కొమానపల్లి గారు

### భాగం - 2

మిగతా భాగం 3వ పేజీలో...


క్రైస్తవులకు అవసరమైన అన్ని రకముల వస్తువుల కొరకు...

ఉదా:- బైబిల్స్, పాటల పుస్తకములు, వాల్ ఫ్రేమ్స్, ప్రభు బల్ల సామాగ్రి, మొ॥

సంప్రదించండి

బైబిల్ బుక్ షోరూమ్
పాత గాజువాక.
✆ 888 528 333 8.



జె.సి.హోమ్ JCHOME




ఆశ్రమములో పిల్లలకు మీరు సహాయపడగోరితే...

మీ కుటుంబములో అలాగే మీ స్నేహితుల, బంధువుల ఇంట్లో జరిగే పుట్టినరోజు, పెళ్ళిరోజు, పదవీ విరమణ వంటి ఏ శుభసందర్భములోనైనా పిల్లలకు ఆ రోజు స్నాక్స్, భోజనం లేదా మీకు నచ్చిన రీతిలో సహాయము అందించి, ప్రోత్సహించుటకు స్వాగతం పలుకుతుంది "జె.సి.హోమ్"

రానున్న ఈస్టర్ సంధర్భముగా జె.సి.హోమ్ లో పోషించబడుచున్న పిల్లలకు మీకు నచ్చిన సహాయమందించి వారికి క్రీస్తు పునరుత్థాన సంతోషాన్ని అందించుటకు స్వాగతం.

నిత్యవసరములను ప్రేమతో అందించి ప్రోత్సహించుటకు ప్రేమపూర్వక ఆహ్వానము

- రైస్, ఆయిల్, కూరగాయలు.
- ఎగ్స్, ఫిష్, చికెన్, డాల్స్.
- స్నాక్స్, సోప్స్.
- స్కూల్ యూనిఫామ్స్
- స్కూల్ బుక్స్ & ఫీజులు.

మల్కాపురం పోలీస్ స్టేషన్ వెనుక,
ఎ.కె.సి.కాలని , విశాఖపట్నం-530011.

888 518 3338
✆ 888 538 3338



RAPHA ORTHOPAEDIC HOSPITAL
రాఫా ఆర్థోపెడిక్ హాస్పిటల్
...We Care He Cures

శ్రీ కృష్ణ యాదవ కళ్యాణ మండపం (కృష్ణుని గుడి) ఎదురు రోడ్, మెయిన్‌రోడ్, గాజువాక

8886860530, 0891-2577110



Dr. G. Sushanth
MBBS, MS(Ortho)
డా. జి. సుశాంత్
MBBS, MS(Ortho)

24/7 SERVICE
YSR ఆరోగ్యశ్రీ, EHS ఇన్సూరెన్స్ లపై అన్ని ఎముకల శస్త్ర చికిత్సలు చేయబడును.
We do Surgical Cases under YSR Arogyasri, EHS, Insurances

RAPHA HOSPITAL
Opp. Krishna Temple, Gajuwaka
RAPHA CLINIC Sriharipuram ✆ 9908270530

Rapha Specialities
Trauma & Fractures
విరిగిన ఎముకలకు శస్త్ర చికిత్స
Paediatric Orthopaedics
చిన్న పిల్లల ఎముకల వైద్యం
Spine Diseases వెన్నెముక సమస్యలు
Sports Injuries ఆటలలో ఎముకలకు ఎదురయ్యే సమస్యలకు చికిత్స
Our Facilities Digital X-Ray
Physiotherapy & Rehabilitation

RAPHA PHYSIOTHERAPY
WE TREAT
- మెడనొప్పి
- భుజం నొప్పులు
- పక్షవాతం
- నడుము నొప్పులు
- మోకాళ్ళ నొప్పులు
- మడములు నొప్పులు
- మూతివంకర
- ఆపరేషన్ తరువాత వచ్చు సమస్యలు
- చిన్నపిల్లలు నడక సమస్యలు
- స్పోర్ట్స్ సమస్యలు

RAPHA HOSPITAL
ORTHOPAEDICS
- చిన్నపిల్లల ఎముకల సమస్యలు
- విరిగిన ఎముకలకు శస్త్ర చికిత్స
- నడుము మరియు మెడ నొప్పులు
- మోకాళ్ళు మరియు కీళ్ళ మార్పిడి
- కుంటి సమస్యలు - వంకర కాళ్ళు
- కీ హోల్ సర్జరీ
- వెన్నెముక సమస్యలు
- ఎముకుల ఇన్ఫెక్షన్
- కీళ్ళవాత సమస్యలు

24/7 HOURS SERVICE

YSR ఆరోగ్య శ్రీ, EHS, ఇన్సూరెన్స్‌లపై అన్ని ఎముకల శస్త్ర చికిత్సలు చేయబడును.


**క్రీస్తు సర్వమానవాళి కొరకు మరణించి, తిరిగిలేచిన గుడ్ ఫ్రైడే, ఈస్టర్ గురించి నీ తోటి వారికి చెప్పావా?**

ఎడిటోరియల్

# ఇదొక సువర్ణావకాశం

రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి ప్రకటన దారులకు, పాఠకులకు వందనములతో వ్రాయునది బాగున్నారా? బాగున్నరన్నదే మా విశ్వాసపు ప్రార్థన.

ఇంతకీ ఏమిటి ఆ సువర్ణావకాశము. క్రీస్తు సర్వమానవాళి కొరకు మరణించారని, పునరుత్థానుడై తిరిగి లేచాడు అనే సత్యాన్ని సర్వ లోకమునకు తెలియజెప్పుటకు జ్ఞానముతోను, తెలివితోను గుడ్ ఫ్రైడే మరియు ఈస్టర్ సందర్భముగా మీ ప్రాంతాలలో **క్రీస్తు మరణ పునరుత్థాన సువార్త సభలు** ఏర్పాటు చేసి ఆ ప్రాంతమంతటికి క్రీస్తు సువార్తను ప్రకటించగల్గితే ప్రభువు సంతోషిస్తారని ఒకసారి ఆలోచించి చూడండి.

అంతేకాక రానున్న గుడ్‌ఫ్రైడే & ఈస్టర్ పర్వదినాన్న అనాథలకు, వృద్ధులకు, వృద్ధాశ్రమములకు వెళ్ళి పండ్లు, బ్రెడ్స్ లేదా ఫుడ్ వంటివి వారికి అందించి క్రీస్తు ప్రేమను పంచే గొప్ప అవకాశమే ఈ సువర్ణావకాశము.

**మార్కు 16:15-18**

15) మరియు మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి.

16) నమ్మి బాప్తీస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మని వానికి శిక్ష విధింపబడును.

17) నమ్మినవారి వలన ఈ సూచకక్రియలు కనబడును; ఏవనగా, నా నామమున దయ్యములను వెళ్ళగొట్టుదురు; క్రొత్త భాషలు మాటలాడుదురు.

18) పాములను ఎత్తి పట్టుకొందురు, మరణకరమైనదేది త్రాగినను అది వారికి హాని చేయదు, రోగుల మీద చేతులుంచినప్పుడు వారు స్వస్థత నొందుదురని వారితో చెప్పెను.

ఈ ఆర్టికల్ చదువుచున్న దేవుని బిడ్డా దేవుడు చెప్పిన ప్రకారం మీరు కూడా చెయ్యగలిగితే మీ ద్వారా కూడా అద్భుతములు ఆశ్చర్యకార్యములు ప్రభువు జరిగిస్తారు.

**నమ్ముట నీ వలననైతే, నమ్మువానికి సమస్తమును సాధ్యమే. - మార్కు 9:23.**

నీవు నమ్మినయెడల, దేవుని మహిమను చూతువు. - యోహాను 11:40. ఆమెన్.

జో1
ఎడిటర్

పిల్లల ప్రపంచము

# 7 యేసయ్య సిలువలో పలికిన మాటలు

హాయ్ పిల్లలు, ప్రైజ్ ది లార్డ్, బాగున్నారా. నన్ను గుర్తుపట్టారా! నేను మీ జాయ్‌సీని. చాలాకాలం తరువాత మరలా పిల్లల ప్రపంచము అనే ఈ ఆర్టికల్ ద్వారా మీ ముందుకు వచ్చే కృపనిచ్చిన యేసయ్యకు నా నిండు కృతజ్ఞతలు. ఇకపై ప్రతి నెల మీ ముందుకు ఒక ప్రత్యేక ఆర్టికల్‌తో రానైయున్నాము.

**ఈ నెల ప్రత్యేకత :** సిలువలో యేసయ్య పలికిన 7 మాటలు నేర్చుకొని, మన సంఘాలలో తెలియపరచి మన యేసయ్య మన కొరకు సిలువలో పలికిన 7 మాటలలో ఉన్న ఆంతర్యాన్ని మన సంఘాలకు తెలియచేద్దాం.

1. యేసు - తండ్రీ వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుము. (లూకా 23:34)
2. నేడు నీవు నాతో కూడా పరదైసులో ఉందువు. (లూకా 23:43)
3. అమ్మా, యిదిగో నీ కుమారుడు అని తన తల్లితో చెప్పెను, యిదిగో, నీ తల్లి అని శిష్యునితో చెప్పెను. (యోహాను 19:26,27)
4. యేసు - ఎలోయీ, ఎలోయీ లామా సబక్తానీ; ఆ మాటలకు నా దేవా, నా దేవా, నన్ను ఎందుకు చేయి విడిచితివని అర్థము. (మార్కు 15:34)
5. నేను దప్పిగొనుచున్నాననెను. (యోహాను 19:28)
6. సమాప్తమైనది. (యోహాను 19:30)
7. తండ్రీ, నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాననెను. (లూకా 23:46)

















# కృపాయుగములో విస్తరించే... "యేసయ్య కృప"

మూలవాక్యము : 2 తిమోతి 2:1

నా కుమారుడా, క్రీస్తు యేసునందున్న కృపచేత బలవంతుడవు కమ్ము.

## పార్ట్-2

**ఉదా:-(1)**

### ఒక అన్యుని జీవితములో విస్తరించే దేవుని కృప

(రోమా 5:19-21; 2:14,15).

క్రీస్తు సిలువ వేయబడిన కాలమునకు ముందు కృప యొక్క ఏర్పాటు వేరు, ఆ కాలములో అనగా మొదటి ఆదాము నుండి కడపటి ఆదాము (క్రీస్తు) వరకు కృపలో దేవుడు చూసి చూడనట్లుగా వారి యొక్క నీతి క్రియలు ద్వారా అలాగే వారు అర్పించే బలులు ద్వారా క్షమించేవాడు.

**ఉదా:-** దావీదు జీవితము (క్రీ॥పూ॥ 1000) దావీదు కాలములో దావీదు చేసిన పాపమునకు దావీదు జీవితకాలములో ఎన్నో కఠినమైన శ్రమలను అనుభవించాడు. కాని దావీదు ఆత్మ నశించిపోకుండ దేవుడు దావీదు ఆత్మను రక్షణ అనుభవములోనికి మరియు మంచి సాక్ష్య జీవితములోనికి నడిపించబడ్డాడు. **(అపో॥ 13:22,36).**

అయితే యేసుక్రీస్తు సిలువమీద బలియాగమయ్యి సమాధి చేయబడి, పునరుత్థానుడైన తరువాత ప్రపంచ మానవాళిలో ఎవరైతే జగత్పునాది వేయబడక ముందే ఆయన గ్రంథములో దాకలైయున్నారో అట్టివారు యేసక్రీస్తును ఎరుగకపోయినను దేవుడు **(రోమా 5:19-21)** ప్రకారము పాపము ఎక్కడ విస్తరించునో అక్కడ దేవుని కృప అపరిమితముగా విస్తరించును, అనే వాక్యము ద్వారా దేవుడు అన్యజనాంగమును కాపాడుతున్నాడు.

ఏలయనగా! ఒక మనుష్యుని అవిధేయత వలన అనేకులు పాపులుగ ఏలాగు చేయబడిరో, అలాగే ఒకని విధేయత వలన అనేకులు నీతిమంతులుగా చేయబడుదురు. మరియు అపరాధము విస్తరించునట్లు ధర్మశాస్త్రము ప్రవేశించెను. అయినను పాపము మరణమును ఆధారము చేసుకొని యేలాగు ఏలెనో, ఆలాగుననే నిత్యజీవము కలుగుటకై నీతి ద్వారా కృపయు మన ప్రభువైన యేసుక్రీస్తు మూలముగా ఏలు నిమిత్తము పాపమెక్కడ విస్తరించెనో అక్కడ కృప అపరిమితముగ విస్తరించెను.

ఈ వాక్యము ఆధారము చేసుకొని నేటి క్రైస్తవులలో వాక్యము తెలిసిన విశ్వాసులు, నాయకులు, మరియు కొందరు సేవకులు సహితము మనము పాపులమండి, నీతిమంతుడు ఒక్కడు లేడు అండి అంటూ వారి యొక్క ..... **(తరువాయి భాగం వచ్చే సంచికలో)**



# చిన్న పాలా!

## బిషప్. డా॥ ఎర్నెస్ట్ పాల్ కొమానపల్లి గారు

## భాగం - 2

1వ పేజి మిగతా భాగం...

(మొదటి పేజి తరువాయి భాగం)

ఇప్పుడు మన్నా పరిచర్యలు ఇండియాలో 15 రాష్ట్రాలలో వ్యాపించినవి.

### పలు ఆపదల్లో ఆదుకున్న మన్నా మినిస్ట్రీస్

మన్నా పరిచర్యలు ప్రభువైన యేసుక్రీస్తు సువార్తను ప్రకటించుటతో పాటు పేదసాదలను, విధవరాండ్రను, అనాధలను గూర్చి కూడా శ్రద్ధ తీసుకొనుచున్నవి. కాబట్టి తుఫానులు, వరదలు, అగ్నిప్రమాదాలు, సునామి, భూకంపములు మొదలైనవి కలిగినప్పుడు మేము ముందుకు వెళ్ళి బాధితులకు అత్యవసర సదుపాయములను అందించుచున్నాము. వివిధ ఆపదలు సంభవించినప్పుడు బాధితులకు, తుఫానులో ఇండ్లు పోగొట్టుకొనిన వారికి ఇప్పటికి ఆయా చోట్ల 5000లకు పైగా ఇండ్లు కట్టించాము. మెడికల్ క్యాంపులు పెట్టించాము. మోటారు బోట్లు, చేపలు పట్టే సాధనాలు, వలలు జాలరులకిచ్చాము. వడ్రంగులు, మంగళి, దర్జీలు, కూరగాయలు అమ్ముకొనేవారికి అవసరమైన పరికరాలు కొని ఇచ్చి వారి ఉద్యోగ వ్యాపారాలు కొనసాగేటట్లు సహాయము చేసాము. పేదలైన రోగుల కొరకు క్లినిక్‌లు కట్టించాము.



### పిల్లల ఆశ్రమం ప్రారంభించుట

మేము 1978లో హైదరాబాదుకు వచ్చి పిల్లల ఆశ్రమము ప్రారంభించినప్పుడు, మాసాబ్‌ట్యాంక్ ఒక ఊరి చివర స్థలముగా ఏ ట్రాఫిక్ లేకుండా ఉంది. ట్రాఫిక్ ప్రతి సంవత్సరము పెరుగుతూ వచ్చింది. మాసాబ్‌ట్యాంక్ పిల్లల ఆశ్రమం చుట్టూ పెద్ద పెద్ద ఇండ్లు వచ్చాయి.



### కిస్మత్‌పూర్‌కు ఆశ్రమం తరలించుట

ట్రాఫిక్ పెరిగినందున 1979లో హైదరాబాద్‌కు 15 కిలోమీటర్ల దూరంలో నున్న కిస్మత్‌పూర్‌లో స్థలము కొన్నాము. అపోస్తలులైన పి.ఎల్.పరంజ్యోతి గారి 60వ పుట్టినరోజు మార్చి 2వ తేదిన పిల్లల ఆశ్రమాన్ని ప్రతిష్టించి వారిని కిస్మత్‌పూర్‌కు తరలించాము. తరువాత కిస్మత్‌పూర్‌లో ఒక హైస్కూల్‌ను, ఒక సాంకేతిక శిక్షణ పాఠశాలను ప్రారంభించాము. మాసాబ్‌ట్యాంక్‌లోనున్న బైబిల్ స్కూల్‌ను కిస్మత్ పూర్‌కు మార్చాము.




### కాన్ఫెరెన్సు హాలు నిర్మాణం

1990 చివరలో పాస్టర్లను ఉత్సాహపరచుటకు కాన్ఫరెన్సులు ఏర్పాటు చేయడానికి ఒక పెద్ద సెంటరును కట్టించుమని ప్రభువు నాతో మాట్లాడారు. అది చాలా పెద్ద ప్రాజెక్ట్ కావడం వల్ల దానిని గ్రహించుటకు గాని కట్టుటకు గాని నేను సిద్ధముగా లేను. కాని దానిని ప్రారంభించమని దేవుడు పదేపదే నాతో మాట్లాడుచున్నారు. మన్నా పరిచర్యలోనున్న కార్యనిర్వాహక వర్గమును పిలిచి ఆ స్థలములో ఒక గుడారము వేసి ప్రార్థించసాగాము. మాకు ఏకమనస్సు కలుగునట్లుగా మాతో మాట్లాడవలెనని వేడుకొన్నాను. మొదటిరోజుల్లో కొన్ని భేదాభిప్రాయాలు కలిగాయి. 'ఇది అసాధ్యమైనది', 'కట్టడానికి సొమ్మున్నదా?', 'ఎంత ఖరీదు అవుతుందో తెలుసా?', 'కట్టిన దానిని నిర్వహించగలమా?' అని అందరూ అనుమానాలు తెలిపారు. మూడవరోజు మాలో ప్రతివారితోను దేవుడు మాట్లాడారు. అది దేవుని చిత్తమని అందరూ అంగీకరించారు.

ఆ రోజున మేమందరమూ ప్రార్థించుచుండగా ఆస్ట్రేలియా నుండి ఒక వ్యక్తి వచ్చాడు. అతనికి ఈ సంగతులేవీ తెలియవు. అతడు వాక్యము బోధించి, ప్రవచించాడు. అతడు మాట్లాడినది 30 నిమిషములు మాత్రమే. మా అందరి హృదయాలు సమ్మతించిన తరువాత 5వ రోజున మేము గ్రౌండ్ బ్రేక్ చేసాము. కాని వెంటనే పని ప్రారంభించలేదు. దేవుడు మాకు అనుగ్రహించిన ప్రకారముగా సెంటరును కట్టుచూ వచ్చాము. స్లాబ్ వేయునప్పుడు దాని వైశాల్యము చూచి, కాంట్రాక్టరు చాలా భయపడ్డాడు. అది కూలిపోవునేమో అనే భయముతో తత్తరిల్లాడు. అయితే ఆ స్లాబ్ వేసే చోటికి ప్రక్కనే పగలంతా ఒక తెల్లని పావురం వచ్చి, ఒక చిన్న గూటిలో పగలంతా కూర్చుండి, వెళ్ళిపోయేది. ఆలాగున స్లాబ్ వేసిన మూడు దినాలు వరుసగా వచ్చింది. తరువాత దానిని ఎవరూ చూడలేదు. ఆ ఏరియాలో తెల్లని పావురాలు ఎక్కడా కనిపించవు. కాంట్రాక్టరు ఆ పావురాన్ని చూచి, ధైర్యం తెచ్చుకొన్నానని, ప్రభువే అక్కడి పనిని పర్యవేక్షిస్తున్నాడని అందరూ గ్రహించారని అన్నాడు. 12 ఏండ్ల తరువాత దాదాపు ఈ ప్రాజెక్టును పూర్తిచేసి, ప్రస్తుతం ప్రయోజనకరముగా వాడుకొనుచున్నాము.

### ఆశీర్వాదముగా రాక్‌చర్చ్ ప్రారంభం

అతి సామాన్యంగా ప్రారంభమైన రాక్‌చర్చ్‌ని దేవుడు ఆశీర్వదించారు. హైదరాబాదు పట్టణంలో ఆరాధన విధానాన్ని ప్రారంభించాము. **టి.ఎల్.ఆస్.బార్న్, రెయిన్‌హార్డ్ బాంకే, ఫ్రాంక్లిన్ గ్రహమ్‌లవంటి దైవజనుల క్రూసేడ్‌లలో రాక్‌చర్చ్ క్వయర్ మధురమైన సంగీతం, స్తుతి గానాలను** అందించింది. ఈ క్రూసేడ్‌లలో నేను అధ్యక్షత వహించుట నాకు దొరికిన గొప్ప ధన్యత! ఈ క్రూసేడ్స్ కొరకు అనువాదకులను, గాయకులను, వాద్య సంగీతములను, స్వచ్ఛంధ సేవకులను, ప్రార్థన గుంపులను మన్నా – రాక్ చర్చ్ మినిస్ట్రీస్ ద్వారా అందించాము.

**1977 లో అమలాపురంలో నేను ఆరాధనా విధానమును బోధించుటకు ప్రారంభించాను.** ఆత్మారాధన ద్వారా దేవుడు ప్రజలను, సంఘాలను దర్శించారు. మన్నా సంఘాలు ఆరాధించుటలో ప్రత్యేకతను సంపాదించుకొన్నవి.




### అంతర్జాతీయ సంగీత మహోత్సవాలను ప్రారంభించుట

ఇండియాలో 20 సంవత్సరాలలోపు వయస్సు గలవారు 50 శాతం ఉన్నారు. వారికందరికి సంగీతం అంటే ఇష్టం. ఈ యవ్వనస్తులను దేవునియొద్దకు ఆకర్షించడానికి మేము అంతర్జాతీయ సంగీత మహోత్సవాలను ప్రారంభించాము. మేము పేరు పొందిన సంగీత కారులను దేశవిదేశాలనుండి ఆహ్వానిస్తున్నాము. ఈ పండుగలలో వేలాదిమంది యవ్వనస్తులు ఆకర్షించబడి ప్రభువును రక్షకునిగా అంగీకరిస్తున్నారు.

### నా దర్శనాన్ని ప్రోత్సాహించిన అపో.పి.యల్.పరంజ్యోతి గారు

ఈ పరిచర్యలన్నింటిలో ప్రభువు పంపిన ప్రజలు నాకు సహాయం చేసారు. ప్రత్యేకంగా నా మామగారు అపో.పి.యల్.పరంజ్యోతి గారు నా దర్శనానికి గొప్ప ప్రోత్సాహకులు. మన్నా మినిస్ట్రీస్‌కు సంబంధించిన సమస్త కార్యాలలో ఆయన మాకు సలహాదారుడు. దేవుని కార్యాలలో ఆయనకు గల ఆసక్తిని, జ్ఞానమును, వివేకమును నేను మెచ్చుకొంటాను. ఆయన సలహాలు నేను పాటించాను. నా పరిచర్యలన్నీ ఉపయోగకరంగాను, విజయవంతంగాను కొనసాగడానికి ఆయన సలహాలు, సహాయాలు అవసరమైనవి. మన్నా పరిచర్యలు ప్రారంభించడానికి, వాటిని కొనసాగించడానికి దేవుడు మా హృదయాలను ఐక్యపర్చాడు. నా కష్టసమయాలలో నాతో ఉండి, కుడిభుజంగా నిలిచారు. మన్నా సంఘాలను, మిరియాం పిల్లల ఆశ్రమాలను స్థాపించుటలో ఆయన గొప్ప సాధనంగా వాడబడ్డారు.



పరంజ్యోతి గారు నాకిచ్చిన అపురూపమైన బహుమానము నా సతీమణి, రేచెల్ జ్యోతి.

**– బిషప్. డాక్టర్. ఎర్నెస్ట్ పాల్ కొమానపల్లి**

### అధ్యాయము - 2

**మీరు నా మాట శ్రద్ధగావిని నా నిబంధనను అనుసరించి నడిచినయెడల మీరు సమస్త దేశ జనులలో నాకు స్వకీయ సంపాద్యమగుదురు. నిర్గమ॥ 19:5.**

అనాదియందే కొమానపల్లి వంశీయులను దేవుడు ఎన్నుకొని తనకొరకై ప్రత్యేకపర్చుకొన్నాడని వారి జీవిత చరిత్ర స్పష్టం చేస్తున్నది.

కొమానపల్లి గ్రామము ప్రాచీనమైనది. అది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమందలి తూర్పు గోదావరి జిల్లాలోని ఒక కుగ్రామము. వరిపొలాలు, కొబ్బరి, అరటి తోటలు, చెరువు చుట్టూ తాటి, కొబ్బరిచెట్లు, పంటకాలువలతో ఆహ్లాదకరమైన వాతావరణముగల ప్రదేశం. 150 సంవత్సరాల క్రితం బిషప్‌గారి ముత్తాత, వెంకన్న అనే యవ్వనస్థుడు కొమానపల్లి గ్రామములో నివసించాడు.

ఆ దినాల్లో ధవళేశ్వరం, విజ్జేశ్వరం మధ్య గోదావరిపై ఆనకట్ట కట్టుటకు మిలిటరీ ఇంజనీరు సర్ ఆర్థర్‌కాటన్ దొర 1847 ఏప్రిల్‌లో 1300 మంది కూలీలతో పని ప్రారంభించాడు. ఆనకట్ట నిర్మాణం 5 సంవత్సరాలు జరిగింది. కొమానపల్లి గ్రామము



నుండి కొందరు ఆనకట్ట నిర్మాణానికి కూలీలుగా వెళ్ళుచుండగా, వెంకన్న కూడా వారితో వెళ్ళాడు. కాటన్ దొర మిషనరీలుగా వచ్చిన జార్జిబీర్, విలియం బౌడెన్‌లను ఆహ్వానించి, కూలీలకు సువార్త ప్రకటింపజేసాడు. అనేకులు యేసు ప్రభువును తమ స్వంత రక్షకునిగా అంగీకరించి, అన్యదేవతలకు మ్రొక్కుట మానివేసారు. యేసు క్రీస్తు నందలి విశ్వాసములో దినదినము ఎదిగిన వారిలో కొమానపల్లి వెంకన్న ఒకడు.

(తరువాయి భాగం వచ్చే సంచికలో...)



సవాలు పుట్టించే IPC చిట్టివలస

# పాస్టర్. కె.సంజీవరావు గారి జీవిత చరిత్ర

విశాఖ ఏరియా పాస్టర్

**పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు దగ్గర వున్న తిమ్మారావు గూడెం అనే గ్రామములో 1940వ సం॥ కీర్తి ధర్మయ్య యీరమ్మ గార్లకు ఆఖరి (6వ) సంతానముగా సంజీవరావు (శ్రీనివాసురావు) గారు జన్మించారు.**

బాల్యములలోనే వారు తల్లిదండ్రులను కోల్పోయారు. అక్క నక్షత్రమ్మ గారు పెంచి పెద్దచేసారు. వారు 2వ తరగతి వరకు చదువుకున్నారు. చిన్నప్పటినుంచి పొలం పనులు వ్యవసాయం చేసేవారు.

వారి యవ్వనములో శారీరక బలం కలిగినవారై 100 కేజీల ధాన్యం బస్తాను ఒక్కరే మోకాళ్ళతో తన్ని భుజము మీద వేసుకొనేవారు. అప్పట్లో వారికి చాలా బలమైన, ఎత్తైన మైసూర్ ఎద్దులు వుండేవి. మైసూర్ ఎద్దులు కలిగిన బండి పడిపోతే చాలా సులువుగా తను ఒక్కరే బండిని ఎత్తి సరైన స్థానములో పెట్టేవారు. యుక్తవయసులో వీధి నాటకాలలో నారదుడి వేషము వేస్తూ అందరిని అలరించేవారు. సంగీతం చిన్నప్పటి నుండి ఇష్టపడి హార్మోనియం వాయించడం నేర్చుకున్నారు.

వీరి తల్లిదండ్రులు సి.ఎస్.ఐ.సంఘ సభ్యులు, 1959 లో సి.ఎస్.ఐ, చర్చిలోనే వారి నాల్గవ అక్కగారి కుమార్తెయైన సువార్తమ్మ గారితో వీరి వివాహం జరిగింది. ఆ దినాలలో ఇండియా పెంతెకొస్తు దేవుని సంఘం వారు ఏలూరు ప్రాంతమును కేంద్రముగా చేసుకొని, అపో.పి.యం. సామ్యేలు నాయన గారితో పాటు కొంతమంది స్త్రీలు (ఏలియమ్మ గారు, రోజమ్మ గారు, కుంజమ్మ గారు) వచ్చి సువార్త ప్రకటించేవారు.

ఈ సువార్త పరిచర్య వలన వారు సంపూర్ణ సత్యం తెలుసుకొని, వారి దగ్గర బంధువైన ఇశ్రాయేలు గారి కుష్టరోగం వెంటనే తగ్గిపోవటం వలన యింకా దేవుని సన్నిధికి ఆకర్షితులై యేసుప్రభువు సువార్త ద్వారా పూర్తి మారుమనస్సు పొందుకొని 1960లో ఐ.పి.సి. ఏలూరు మీటింగ్స్‌లో ముంచడం బాప్తీస్మం పొందుకొన్నారు.. నాటినుండి సువార్త దాహం కల్గి గ్రామాగ్రామాలు తిరిగి సాయంత్రం హారికన్ లాంతరు పట్టుకొని సువార్త ప్రకటించేవారు. పగలు పొలం పనులు చేసుకొనేవారు.

తిమ్మారావు గూడెం నుండి ఏలూరు ఐ.పి.సి.చర్చ్‌కి (5 కి.మీ॥) ప్రతి ఆదివారం వెళ్ళి ఆరాధనలో పాల్గొనేవారు. పరిశుద్ధాత్మ అభిషేకం కొరకు 3 సం॥లు కనిపెట్టి ప్రార్థనచేసి రాజమండ్రిలో కె.ఆర్.డేవిడ్ అయ్యగారి యొక్క ఐ.పి.సి. మీటింగ్స్‌లో పరిశుద్ధాత్మ శక్తిచేత అభిషేకించబడ్డారు.

**సేవ పిలుపు :** ఒక శనివారం రాత్రి ఉపవాస కూటంలో ఒక 12 సం॥ల పాప ద్వారా ప్రవచన రీతిగా ప్రవచన రీతిగా సంపూర్ణ సేవా పిలుపును పొందుకున్నారు. పిలుపును పొందుకున్న కొంతకాలం నిర్లక్ష్యం చేసినందున, మొదటి మగ బిడ్డను కోల్పోయారు. తరువాత దేవుని మాటకు లోబడి, పాస్టర్ ఆశీర్వాదం గారు(ఐ.పి.సి.భీమాడోలు) సేవ చేయుచుండగా వారి దగ్గర సుమారు ఒక్క సం॥ పరిచర్య చేసారు. తరువాత 1963 సం॥లో దేవుడు ఒకరోజు మాటలాడి నేను చూపించే స్థలమునకు వెళ్ళి సేవ చేయమన్నారు. ఎక్కడికి వెళ్ళాలో తెలియక ఏలూరు బస్టాప్ దగ్గరకు వచ్చి ప్రార్థించగా దేవుడు చింతలపూడి, తెడ్లం అనే ఏజెన్సీ ప్రాంతానికి వెళ్ళమన్నారు. సరియైన బస్ సదుపాయము లేని ఆ దినాలలో చాలా ప్రయాసపడి కాలినడకన కొన్ని కిలోమీటర్లు నడచి ఆ గ్రామానికి చేరుకొని అద్దె ఇల్లు తీస్కొని సేవ ప్రారంభించారు. అప్పటినుండి గ్రామ గ్రామాలు తిరుగుతూ కాలినడకనే సువార్త పరిచర్య చేసేవారు. అప్పటిలో వారికి సరియైన ఆహారం వుండేది కాదు. దారిలో కొనిసార్లు సీతాఫలాలు, మామిడి పండ్లు తిని ఆకలి తీర్చుకొని సువార్త ప్రకటించేవారు. కొన్నిసార్లు తెల్లవారు జామున లేచి ఇంటి నడికప్పు ఎక్కి డబ్బారేకు బూరపట్టుకొని సువార్త ప్రకటించేవారు. సేవకు వచ్చిన తరువాత తరుచుగా కొండమీదకు వెళ్ళి తన్నుతాను మర్చిపోయి నంతగా ప్రార్థించేవారు. **ఎక్కువగా తెల్లవారుజామున 3 గం॥లకు లేచి మోకాళ్ళ ప్రార్థన చేసేవారు.** ఉపవాస ప్రార్థనలు ఎక్కువగా చేసేవారు. వారి ప్రార్థన ద్వారా అనేక గ్రామాలలో దేవుడు అద్భుత కార్యములు జరిగించారు. అనేకమంది రోగులు స్వస్థపరచబడ్డారు, దెయ్యాలు వెళ్ళగొట్టబడినవి. అనేక వందలమంది మారుమనస్సు పొందుకొని రక్షణ పొందుకున్నారు. తెడ్లం అనే గ్రామములో వారిని ప్రార్థన పంతులు గారు అని పిలిచేవారు.

తరువాత దేవుడు తెడ్లము నుండి 1966 వ సం॥లో భీమడోలు వెళ్ళి పాస్టర్.ఆశీర్వాదం గారు విడిచిపెట్టిన పరిచర్య కొనసాగించమని చెప్పారు. 2 నెలలు ప్రార్థనలో కనిపెట్టి దేవుని చిత్తప్రకారముగా భీమడోలు వెళ్ళారు. ఆ తరువాత విజయవాడలో వున్న సీయోను బైబిల్ కాలేజ్‌లో (ఐ.పి.సి.) ట్రైనింగ్ కొరకు వెళ్ళారు. తరువాత భీమడోలులో ఒక చక్కని మందిరం కట్టారు.

తరువాత అపో.పి.యం.సామ్యూల్ అయ్యగారు భీమడోలు నుంచి విశాఖ జిల్లా చిట్టివలస గ్రామమునకు వెళ్ళమన్నారు. కొన్ని నెలలు ప్రార్థనలో కనిపెట్టి ప్రవచన రీతిగా, దర్శనము ద్వారా దేవుడు మాట్లాడిన తరువాత 1975 జూన్ 3వ తేదిన చిట్టివలస వచ్చారు. అప్పటినుంచి ఇప్పటివరకు దేవుని కొరకు నమ్మకమైన సేవ చేసారు.

చిట్టివలస వచ్చాక నీరుపడక ముగ్గురు పిల్లలకు, అమ్మగారికి చర్మము మీద గడ్డలు వచ్చాయి. ఈ పరిస్థితి తట్టుకోలేక చిట్టివలస నుండి వెళ్ళిపోవాలని సిద్ధపడి ఈ విషయము అపో.పి.యం.సామ్యూలు అయ్యగారికి చెప్పగా వెంటనే నాయనగారు ... నేను కాదు నిన్ను చిట్టివలస వెళ్ళమన్నది. పి.యం.సామ్యూల్ గారిలో నుండి దేవుడే నీతో మాట్లాడి చిట్టివలస వెళ్ళమన్నాడు అని చెప్పి పంపించేశారు. ఆ నెలలోనే ప్రభువు తన దాసుని మాట రుజువుపరచి మంచి నీరు సదుపాయం కల్పించారు.

చిట్టివలస ప్రాంతములో వుండి అలుపు ఎరుగని సువార్త పరిచర్యలో కొనసాగుతూ అనేక వేలాది మందికి బాప్తిస్మములు యిస్తూ, వందలాది వివాహ కార్యములు చేసారు. **వీరి సేవలో దాదాపు 55 మందిని సేవకులుగా తయారుచేసి ప్రభు పరిచర్య నిమిత్తము పంపించారు.** ఆయన పరిచర్యలో అనేకమంది చేతబడి, చిల్లంగి శక్తులు చేత పీడించబడి యేసు నామములో విడుదల పొందుకునేవారు. అనేకమంది రక్షించబడి, నామకార్థ క్రైస్తవ జీవితములో
వున్నవారు నిజక్రైస్తవులుగా మార్చబడ్డారు.

1991 లో ఐ.పి.సి.నాయకులైన పాస్టర్. పి.అబ్రాహాము సామ్యూల్ గారు మరియు ఐ.పి.సి.స్టేట్ కౌన్సిల్ వారు విశాఖ ఏరియా పాస్టర్ గా సంజీవరావు గారిని నియమించారు. అప్పటినుండి **30 సం॥లు ఏరియా పాస్టర్‌గా విశాఖ ఏరియాలో వున్న సంఘాల మధ్య ఏరియా సేవకులుతో కలిసి విస్తారమైన పరిచర్య చేసారు.**

నిరాడంబర జీవిగా ఎప్పుడు తెల్లని వస్త్రములు ధరించేవారు (లాల్చీ, పంచెకట్టు), నిగర్వి, నిస్వార్థపరుడు, విశ్వాస వీరుడు, ఎప్పుడు అప్పుచేయడం అన్నది వారికి తెలియదు. ప్రతి దానికి దేవుడు మీద ఆధారపడేవాడు. వారి సేవలో అనేకసార్లు తిండి దొరకని రోజులు ఎన్నో వున్నవి. త్యాగశీలి, బదులు మాట పలికేవారు కారు. చాలా ఓర్పు సహనం కలిగినవారు. లోకసంబంధమైన ఆశలు కోరికలు చంపుకొని దేవుని కొరకే ఆఖరి ఊపిరి విడిచే వరకు ప్రార్థన వాక్యముతో కూడిన మంచి పోరాటము పోరాడారు.

ప్రతి రోజు 3 పూటలు కుటుంబ ప్రార్థన జరిగించేవారు. వీరికి ఒక కుమారుడు - కోడలు, ఇద్దరు కుమార్తెలు - అల్లుళ్ళు, ముగ్గురు మనుమళ్ళు, ఐదుగురు మనమురాళ్ళు, ఒక మునిమనుమడు వున్నారు.

**విడువబడిన అమ్మగారి ఆదరణ కొరకు, కుటుంబ ఆదరణ కొరకు ప్రార్థించ మనవి. ఆయన విడచి వెళ్ళిన సేవ పరిచర్యను, సంఘ పరిచర్యను వారి కుమారుడు పాస్టర్.కె.ఐజాక్ మరియు కుటుంబము, అమ్మగారు కొనసాగిస్తూ వుండగా దేవుడే వారికి తోడైవుండి నడిపించునట్లు మీరు ఎల్లరు ప్రార్థించాలని కోరుచున్నాము.**

Biolife DIAGNOSTIC CENTRE
HOME SAMPLE COLLECTION
M.Prasanth
8309921629
9666316652

HEMATOLOGY: Hb, TC, DC, ESR, Plateleds, AEC, TRBC, PCV, Blood Group, Rh Type, BT, CT, CBC, CBP, QBC for MP/MF
BIO CHEMISTRY: FBS, PPBS, RBS, GTT, Blood Urea, Serum Creatinine, Total Protein, Albumin, A/G Ratio, Total Bilirubin, Direct Bilirubin, S.G.O.T.
Alk Phosphatese, Total Cholesterol, Triglcerides, HDL, LDL, VCDL, Uric Acid, Calcium, Phosphorus, Electrolytes, Hb-A, C, Amalyee
SEROLOGY: Widal, VDRL, TPHA, RA Factor, CRP, ASO, HIV I & II, Tri-dot, HBS Ag, HSV I & II, HCV
DENGUE TEST: IgG, NS1
PROFILES: LFT, Lipid Profile, Renal Profile
HARMONS: T3, T4, TSH, Thryoid Antibodies, FSH, LH, Prolactin, Insulin, Estrogen, Progeston, PAS, Tourech panel (8, 10), HIV DNA PCR, TB Ferron, AMH, Western Blot, CD3, CD4, CD8
URINE EXAMINATION: Albumin, Sugar, Microscopic Exam, Bil Salts, Bile Pegmant, Complete Urine Analysis, Pregnancy Test, Urine C/S
MOTION: Ova / Cyst, Reducing Substances
OTHERS: Sputum for AFB, Mantoux, Semen Analysis, X-Ray
Blood Sample Collection AT YOUR DOORSTEP.
#27-7-8, Samatha Nagar Jn., Opp. More Super Market, Pedagantyada, Gajuwaka, VSP-44.
Email : biolifediagnostics07@gmail.com

నీ సంపాదన అంతయు యిచ్చి బుద్ధి సంపాదించుకొనుము.
దాని గొప్ప చేసినయెడల అది నిన్ను హెచ్చించును. - సామె॥ 4:7-8
BIBLE BOOK SHOWROOM
బైబిల్ బుక్ షోరూమ్
లతా హాస్పిటల్‌కి - వరుణ్ బజాజ్‌కి మధ్య,
పాత గాజువాక, విశాఖపట్నం-26.
8885183338, 8885283338

Printed, Published , Edited and Owned by Sandiparthi Nageswara Rao, D.No. 8-11-25, Beside Latha Hospital, Heaven way Road, Old Gajuwaka, Visakhapatnam - 530 026, Andhra Pradesh. Cell : 9396235152
Printing : RATNA OFFSET PRINTERS.